# వనరాజ
# కోళ్ళ పెంపకము




డా॥ యస్. షకీల

డా॥ ఎ. రవి

డా॥ యమ్.వి.ఎ.ఎన్. సూర్యనారాయణ

డా॥ బి. పుణ్య కుమారి

డా॥ జి. త్రివేణి

**పౌల్ట్రీ సీడ్ ప్రాజెక్టు (ఐ.సి.ఎ.ఆర్)**

కోళ్ళ శాస్త్ర విభాగము, పశు వైద్య కళాశాల

**శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయము**

తిరుపతి - 517 502



Scanned with CamScanner

## వనరాజ కోళ్ళ పెంపకము

పెరటిలో నాటుకోళ్ళు పెంచుకోడానికి ఈ మధ్య కాలములో రైతులు చాలా ఆశక్తి చూపుతున్నారు. నాటు కోళ్ళలో మేలైన రకాలలో వనరాజ కోళ్ళు బాగా ప్రాచుర్యము పొందుతున్నాయి. దీనికి కారణము తక్కువ ఖర్చుతో జీవనోపాధి కల్గడమే. ఈ వనరాజ కోళ్ళను డైరెక్ట్ రేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్, హైదరాబాద్ వారు విడుదల చేశారు. వీటి పెంపకము వలన గ్రామీణులలో పోషకాహార లోపాలను మరియు పేదరికాన్ని తొలగించవచ్చును.

### వనరాజ కోళ్ళ ముఖ్య లక్షణాలు:

1. ఈకలు వివిధ రంగులలో ఉండడం వలన నాటు కోళ్ళను పోలి వుండును.
2. వీటికి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా వుండడమే కాకుండా ప్రతికూల వాతావరణం తట్టుకునే శక్తి కూడా ఎక్కువ.
3. వీటికి పొడవైన కాళ్ళు వుండి చురుకుగా కదులుతూ వుండడం వలన కుక్కల నుండి సులభంగా తప్పించుకోగలవు.
4. శరీర పరిమాణము మధ్యస్తంగా వుండి గుడ్లు ఉత్పత్తి మరియు మాంసోత్పత్తికి కూడా ఉపయోగపడును.
5. నాటు కోళ్ళ కంటే ఎక్కువ ఉత్పాదకశక్తి కల్గి వుండడమే కాకుండా పెరటి పెంపకానికి అనువుగా వుండును.

## వనరాజు కోళ్ళ సామర్ధ్యతను క్రింది పట్టికలో గమనించవచ్చును

| ఆర్ధిక లక్షణాలు | ఉత్పత్తి |
|---|---|
| శరీర బరువు (గ్రా) | |
| 6వ వారంలో | 650-750 |
| లైంగిక పరిపక్వత సమయంలో (ప్రతిబంధిత ఆహారంలో) | 2000-2200 |
| గుడ్డు బరువు (గ్రా) | |
| 28వ వారంలో | 48-50 |
| 40 వారంలో | 52-58 |
| మొదటి గుడ్డు పెట్టే సమయంలో (రోజులు) | 175-180 |
| గుడ్లు ఉత్పాదన | 160 |
| బ్రతుకు గలిగే సామర్ధ్యం శాతం (ఆరువారాల వరకు) | 98% |

## కోడి పిల్లల యాజమాన్యం:

ఎక్కువ సంఖ్యలో పిల్లలను పెంచినప్పుడు ఆరు వారాల వయస్సు వరకు వనరాజ కోడి పిల్లలకు శాస్త్రీయ పద్ధతిలో బ్రూడర్స్‌లను ఏర్పాటు చేయాలి. గాలి, వెలుతురు పుష్కలంగా వుండే గదులలో లేదా పాకలో బ్రూడింగ్ చేయాలి. పిల్లలు రాక ముందు (1-2 రోజులు) నేలపై లిట్టరు అంటే వేరుశనగ పొట్టు / వరి పొట్టు / రంపపు పొట్టును 2-3 అంగులాల మందంగా పరచాలి. ఈ లిట్టరు కోడి పిల్లలు తినకుండా లిట్టరు పై కాగితాలు పరిచి, వాటిపై మధ్యలో బ్రూడర్‌లను దాని చుట్టూ సమానంగా అవసరమైనవి నీటి మరియు దాణా తొట్టెలను అమర్చాలి. కోడి పిల్లలు బ్రూడర్స్ నుండి దూరంగా వెళ్ళకుండా 2-3 అడుగులు దూరంలో రేకులను అమర్చాలి. బ్రూడర్‌లో కరెంట్ బల్బులు సహాయంతో ప్రతి కోడికి 2 వాట్లు చొప్పున వేడి ఇవ్వాలి. బ్రూడర్ స్థలం అంతటా కోడి పిల్లలు తిరిగినట్లయితే వాటికి సరిపోయిన వేడి లభిస్తున్నదని అర్థం. బల్బులు సంఖ్య మరియు బ్రూడర్ ఎత్తును సవరిస్తూ కోడి పిల్లలకు అవసరమైన వేడినందించాలి. వనరాజ కోడిపిల్లలను పెంచేటప్పుడు వాటికి ఇచ్చే ప్రతి కిలో దాణాలో 2400 కిలో కేలరీల శక్తి 16% ప్రొటీన్లు, 0.77% లైసిన్, 0.36% మిథియోనిన్, 0.36% పాస్ఫరస్‌లతో సహా 0.7% కాల్షియం వుండవలెను. సమతుల్యమైన దాణా కొరకు స్థానికంగా లభించే ధాన్యాలు పట్టికలో చూపిన విధముగా తయారు చేసుకోవాలి.

## దాణా తయారు చేయు విధానము:

| | |
|---|---|
| (మొక్కజొన్న / సజ్జలు / జొన్నలు / వరి నూకలు) | 50% |
| రైస్ బ్రాన్ / వీట్ బ్రాన్ / డి-ఆయిల్ రైస్ బ్రాన్ | 20% |
| సోయా మీల్ / గ్రౌండ్‌నట్ మీల్ / సన్ ఫ్లవర్ మీల్ | 28% |
| విటమిన్స్ మరియు మినరల్ మిశ్రమము | 2% |

## ఎదిగే కోళ్ళ పెంపకము:

ఆరు వారాల వయస్సు దాటిన తరువాత వాటిని పెరట్లో విడిచి పెట్టవచ్చును. ఇవి పెరట్లో లభించే చిన్న చిన్న మొక్కలు, నిరుపయోగ దాన్యములు, క్రిమి కీటకాలు, గింజలు మొదలగు వాటిని తిని జీవిస్తాయి. సాయంకాలం అయ్యే సరికి ఇవి తమ గూటికి చేరుకొనేట్లు నాటికి మొదటి నుండే అలవాటు పర్చాలి. ఎక్కువ సంఖ్యలో పెంచినప్పుడు మార్కెట్‌లో లభించు బ్రాయిలర్ లేదా లేయర్ కోళ్ళ దాణాను మాంసం కోసం లేదా గ్రుడ్ల కోసం అనే విషయాన్ని బట్టి ఇవ్వవచ్చును. గ్రుడ్లు పెంకులు విరగడం మరియు గ్రుడ్లు ఉత్పాదన తక్కువ అవుతున్నప్పుడు వీటికి అదనపు కాల్షియం (సున్నపు పొడి / గవ్వల పొడి) ను ప్రతి రోజు ప్రతి కోడికి 3-4 గ్రాములు చొప్పున యివ్వవలెను.

Scanned with CamScanner

## ఆరోగ్య పరిరక్షణ:

కోళ్ళను వ్యాదుల నుండి రక్షించుకోవడానికి క్రింది పట్టికలో చూపిన విధంగా టీకాలు వేయించాలి. కోడి పిల్లల పరాన్న జీవుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. అందుకే రెండు మూడు మాసాల వ్యవధిలో ఒకసారి వీటికి అంతరపరాన్నజీవులను నిర్మూలించడానికి మందులు ఇవ్వవలెను.

## టీకాల పట్టిక

| టీకా | వయస్సు | పద్ధతి |
|---|---|---|
| మారెక్స్ టీకా | ఒక రోజు | చర్మం క్రింద |
| ఎఫ్-1 | 7వ రోజు | కంటిలో చుక్కలు |
| గంబోరా టీకా | 14వ రోజు | కంటిలో చుక్కలు |
| లసోట | 28వ రోజు | నీటి ద్వారా / కంటిలో చుక్కలు |
| ఫౌల్ పాక్స్ | 36-42వ రోజు | కండలో సూది |
| ఆర్.టు.బి | 8వ వారంలో | కండలో సూది |

ఆర్థిక లాభాల కొరకు కోడి పెట్టలను ఒకటిన్నర సంవత్సరము, కోడి పుంజులను 14 లేదా 16 వారాలు వయస్సు వచ్చే వరకే పెంచాలి. ఒక కోడి పెట్ట నుండి ఒక సంవత్సరంలో సుమారుగా 160 గుడ్లు లభ్యమగును. ఒక్కొక్క గుడ్డును సుమారు రూ.5/-లు చొప్పున అమ్మినచో రూ.800 వరకు ఆదాయం పొందవచ్చును. దాణా కొరకు అధిక ధరలు పెట్టి బయట కొనుగోలు చేయడం కన్నా, తమ దగ్గర చౌకగా లభ్యమయ్యే దినుశులతో సొంతంగా దాణాను తయారు చేసుకొని, ఖర్చును తగ్గించుకొను దిశగా రైతులు చేసుకోగలిగితే వారికి వనరాజ కోళ్ళ పెంపకము వలన ఆర్థికపరంగా, సామాజిక పరంగా అనుకూలత కలుగుతుంది.

## లభ్యత

వనరాజ కోడిపిల్లల కొరకు క్రింది పొందుపరచిన చిరునామాలో సంప్రదించవచ్చును.

**ప్రిన్సిపాల్ ఇన్విస్టిగేటర్**
పౌల్ట్రీ సీడ్ ప్రాజెక్టు (ఐ.సి.ఎ.ఆర్)
కోళ్ళ శాస్త్ర విభాగము, పశువైద్య కళాశాల,
తిరుపతి - 517 502

**డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్**
రాజేంద్రనగర్,
హైదరాబాద్ - 500030.

Scanned with CamScanner